రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

# ఇష్రాత్ జెహాస్ కేసులో అభియోగపత్రం

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

జూన్ 4 2013 నాడు నేను 'ఐ.బి. రహస్యాలను సి.బి.ఐ. బయట పెట్టాలా' అనే విషయముపై వివరమైన వ్యాఖ్యను వ్రాసాను. విదేశాల ప్రోత్సాహముతో పనిచేస్తున్న ఎన్నో ప్రాంతీయ తీవ్రవాద శిభిరాలు భారత అంతరంగిక భద్రతను సవాలు చేస్తున్నాయి. జేహాది ఉగ్రవాదం నుండి, మావోఇస్టుల తీవ్రవాదం వరకు భారత ప్రభుత్వం నిరంతరం ఎన్నో సవాలాను ఎదుర్కొంటున్నది. గూడచర్యం, తీవ్రవాద వ్యతిరేక చర్యలు అనేవి ఈ సమస్యలను ఎదుర్కోవడానికి ఉపయోగపడే సమర్ధవంతమైన జవాబులు. సమాచార సేకరణ, పంచిపెట్టడం, వారి మధ్య సంభాషణను వెంటాడడం, తీవ్రవాద స్తావరల్లోకి చొరబడడం, సమాచారం అందజేసే వారికి డబ్బు ఎర చూపడం, శిభిరాలను భగ్నం చేయడం లాంటివి ఈ కార్యాచరణలో భాగం. మన గూడచారులు ఈ కార్యక్రమాలను అతి గోప్యాముగా చేపట్టాలి. రహస్య కార్యక్రమాలను చేపట్టినప్పటికీ ఎట్టి పరిస్తితుల్లోనూ వివరాలను బయట పెట్టరాదు. భారత గూడచర్య సంస్థలు ప్రభుత్వం నిర్దేశించిన ప్రక్రియలో భాగముగా పనిచేస్తాయిగనుక వాటిలో చాలా కార్యక్రమాలకు చట్టబద్ధమైన బలం చేకూరదు. ప్రజావసరాలు, జాతీయ అవసరాల దృష్ట్యా ఇలా జరుగుతుంది. ప్రజాస్వామ్యం మనదేశములో మెరుగుపడే కొద్దీ, ఈ కార్యాచరణను చట్టం పరిదిలోకి తీసుకొచ్చి, దానిపై క్రోడ్గోప్యో పార్లమెంటరీ పరిశీలనలోకి కూడా తీసుకురావచ్చని అనుకొంటున్నారు.

గూడచర్య యంత్రాంగం, ఇష్రాత్ జెహాన్ లాంటి వారు పనిచేసే ఉగ్రవాద శిభిరాలు చేపట్టనున్న కార్యకలాపాలను ముందే తెలుసుకొంటాయి. ఆ సమాచారాన్ని పరిశీలించి, ప్రభుత్వ యంత్రాంగానికి పంపుతాయి. ఆ శిభిరాన్ని భగ్నం చేసి వారి కార్యకలాపాలను విస్చిన్నంచేస్తాయి. ఇష్రాత్ లష్కర్-ఎ-తోయిబా (ఎల్.ఇ.టి.) లో భాగమని జమాత్-ఉద్-దావా (జె.యు.డి.) లాహోరులోని ఘజ్వ టైమ్స్ అనే పత్రిక ద్వారా తమ కార్యకర్త చనిపోయినట్టు దృవీకరించారు. ఆ తరువాత, డేవిడ్ హెడ్లీని యు.ఎస్. యొక్క ఎఫ్.బి.ఐ., భారత దేశం యొక్క ఎన్.ఐ.ఎ. లు విచారించినప్పుడు కూడా ఈ కార్యాచరణను ఆయన ఒప్పుకొన్నారు. ఇంటెలిజెన్సు బ్యూరో (ఐ.బి.) అడిగిన కొన్ని ప్రశ్నలకు స్పందిస్తూ భారత దేశంలోని యు.ఎస్. దౌత్య కార్యాలయం కొన్ని పత్రాలను విడుదల చేసింది, దానిలో కూడా ఈ కార్యకలాపాలకు సంబంధించిన సాక్ష్యాలు ఉన్నాయి.

ఇష్రాత్ జెహాన్, ఆమె సహచరులు చనిపోయిన ఎన్కౌంటరు జరిగిన నాటికి, యు.పి.ఎ.-1 పాలనలో ఉన్నది. ఆమె తల్లిదండ్రులు గుజరాతు హై కోర్టులో దాఖలు చేసిన ప్రజాఉపయోగ కేసులో కేంద్రం ఇష్రాత్ ఎల్.ఇ.టి. కార్యకర్త అని, జూన్ 15, 2004 లో జరిగిన ఎన్కౌంటరు నిజమైనదని, నిర్ద్వందంగా నిర్ణయాన్ని తీసుకొన్నది. అప్పుడు శ్రీ శివరాజ్ పాటిల్ గారు హోం శాఖా మంత్రిగా ఉండేవారు. హోం శాఖా మంత్రిని మార్చడంతో ప్రభుత్వ నిర్ణయం కూడా మారింది. శ్రీ పి. చిదంబరం క్రొత్త హోం మంత్రిగా పదవి చేపట్టిన తరువాత, హోం మంత్రిత్వ శాఖ సమర్పించిన ప్రమాణ పత్రంలో ఆ ఎదురుకాల్పులకు తమకు సంబంధం లేదని చెప్పారు. ఇప్పుడు పెటిషణ్ వేసిన వారికి సహకరిస్తూ ఆ పూర్తి సంఘటనను విచారించడానికి పూనుకొన్నారు. ఇప్పటివరకు గుజరాత్ ప్రభుత్వంను, నాయకులను ఇబ్బంది పెట్టడానికి చేసిన ప్రయత్నాలన్నీ విఫలం అవడముతో, ఈ కేసును విచారిస్తే నయినా వారిని ఇరికించే అవకాశం వస్తుందని ఆశించింది.

కోర్టు పర్యవేక్షణలో నియమించిన ఎస్.ఐ.టి. విచారించిన తరువాత, ఈ కేసును సి.బి.ఐ.కి అప్పచెప్పడం జరిగింది. విచారణ బృందంకు నియమింపబడిన సభ్యుల్లో ఒక అధికారిని ఆరోపణదారులైన ఇష్రాత్ యొక్క తల్లిదండ్రులు ఎంపిక చేయడం జరిగింది. అంటే ఎస్.ఐ.టి.లో ముగ్గురు సభ్యులు ఉండేవారు, వారిలో ఒకరిని ఆరోపితుల ఎంపికచేశారు. ఆ కేసు ఎఫ్.ఐ.ఆర్.లో పేర్కొన్న గుజరాత్ పోలీసుల్లో ఎక్కుమందిని అరెస్టు చేయడం జరిగింది. వారితో మంతనాలు జరిపి, లావాదేవీలకు దింపారు. అలా అనుకూలమైన వారిపై పద్దతిప్రకారం 90 రోజుల్లో ఆరోపణ పత్రాలను నమోదు చేయకపోవడం; తద్వారా వారికి బైలు దానంతటదే వచ్చేట్టు చేయడం జరిగింది. వారిలో చాలా మంది ఎన్కౌంటరు జరిగిన ప్రాంతములో లేనప్పటికీ, వారి తరపున సాక్షులుగా ఉండడానికి  సిద్ధపడిన వారిపై ఆరోపణపత్రాలను నమోదు చేయమని హామీలు ఇచ్చారు. వారి సాక్ష్యాలే వారిని దోషులుగా నిరూపిస్తున్నప్పటికీ, వారు అటు ఆరోపణలు ఎదుర్కొనే వారుగానూ, ఇటు కుత్రదారుల్లో ఒకరు ఆమోదంను ప్రకటించే ప్రత్యర్ధిగానో (అప్రువర్) ఉండకుండా, సాక్ష్యులుగానే మాత్రమే మిగిలే అవకాశం ఇచ్చారు. వారి పేర్లను మొదటి రెండు ఆరోపణ పత్రాల నుండి తొలగించారు. ఇటువంటి పద్ధతి ఇప్పటివరకు చట్టానికి తెలియని ప్రక్రియ. సి.ఆర్.పి.సి. లో సెక్షన్ 164 క్రింద అటువంటివారి సాక్ష్యాలను అహ్మదాబాదులో కాకుండా, ముంబయిలోని కోర్టులో నమోదు చేయించారు. ఒక నేరస్తుడు చట్టం ప్రకారం మిగిలిన నేరస్తులపై సహ-ఆరోపితుడు కాజాలరు. ఆయన ఒక అప్రువర్ గానే ఉండగలరు. నిజంగా ఎదురుకాల్పుల్లో పాల్గొన్న వారిని మాత్రం జాబితా నుండి తొలగించి, మిగిలిన వారిని ఆకేసులో కాల్పులకు బాధ్యులుగా నిలబెట్టాలని ప్రయత్నించారు.

గుజరాత్ కు సంబంధించిన రాజకీయ నాయకులను ఇరికించేందుకు ఒక బలహీనమైన కుట్ర జరిగింది. తెలుపు, నలుపు వేలుగుబంట్ల కధను ఒకదానిని సృష్టించారు. దానికి సాక్ష్యాలు చాలలేదు. అందువలన

ఇప్పుడు కోపమంతా ఐ.బి. వైపుకు మరలింది. సమాచారం సేకరించి, శిభిరాల విస్ఛిన్నానికి పాల్పడి, ఆరోపితులను కోర్టు విచారణకు ప్రవేశపెట్టిన గూడచారులను ఇప్పుడు కోర్టుకేసుల్లో ఇరికిస్తున్నారు. మరోవైపు ఉగ్రవాదులుగా గుర్తింపబడిన వారికి వారిపై ఆ మచ్చ లేకుండా చేయడం జరుగుతున్నది. ఇప్పుడు రెండు ఆరోపిత పత్రాలను కోర్టుల్లో ప్రవేశపెట్టడం జరిగింది.

ఈ ఎదురుకాల్పులు యు.పి.ఎ.-1 అధికారంలో ఉండగా జరిగింది. గుజరాత్ నాయకులకు వ్యతిరేకముగా ఈ కేసులో సాక్ష్యాలు లేవు అనేది తెలుస్తూనే ఉన్నది. సి.బి.ఐ. రహస్యంగా చేసిన కార్యకలాపాలను ఈ నేర పరిశోధనలకు సాక్ష్యాలుగా ప్రవేశపెట్టారు. ఈ నేర పరిశోధన వాదోపవాదాల్లో ఐ.బి. ఎలా సమాచారాన్ని సేకరించింది, దానిని అందరికీ ఎలా పంపింది, శిభిరాలను ఎలా చేదించింది, బాధితులను ఎలా విచారించింది, శిభిరాలను చేదించడంలో సంస్థాగత ప్రమేయం ఏమిటి అన్న విఇవరాలనుకూడా ప్రవేశపెట్టారు. నరేంద్ర మోడీని, అమిత్ షా ను ఇరికించేందుకుగాను ఈ తెలివినంతా వాడి ఈ కార్యక్రమాన్ని నడిపించిన వ్యక్తి అప్పుడు, అంటే 2009 లో, హోం శాఖా మంత్రిగా వ్యవహరించినవారు. ఆయన చివరుకి యు.పి.ఎ. ప్రభుత్వ హయాములో ఈ తప్పుడు ఎదురుకాల్పులకు కారణం అయిన ప్రభుత యంత్రాంగంలోని ఐ.బి.ని దోషిగా నిలబెట్టారు. అది ఎటువంటి ఎదురుకాల్పులన్న విషయాన్ని ఒక కోర్టు నిర్ణయిస్తుంది. కానీ ఇక రహస్య కార్యకలాపాలు జరుపలేని దుస్తితికి భారత గూడచారుల య్నత్రాంగాన్ని ఈ సంఘటనలు నెట్టేసింది. వాటిని ఇక సరిదిద్దడం కూడా కష్టం. జూన్ 4, 2013 నాడు రాసిన వ్యాసంలో నేను ఇలా వ్రాసాను, “చివరుగా దీనిని గురించి సంతోషించే వారు పాకిస్తాను, ఎల్.ఇ.టి.లు మాత్రమే. ఢిల్లీలోని హ్రస్వదృష్టి కలిగిన పాలకులు ఇటువంటి సంస్తలను విస్ఛిన్నం చేయడం యొక్క పరిణామాలను అర్థం చేసుకోలేదు. గుజరాత్ ప్రభుత్వాన్ని కించ పరిచేందుకు దేశ భద్రతా వ్యవస్థను కూడా విస్ఛిన్నం చేయడానికి సిద్ధమే – అన్నది స్పష్టంగా కాంగ్రెస్ పార్టీ యొక్క ఆశయం.”

★★★★★